E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 83 (కాంప్లిమెంటరీ కాపీ) 8-2 - 2024 పేజీలు : 14

Digital Edition



## పైలెట్లకు అధునాతన శిక్షణ

-పైలెట్లకు అధునాతన శిక్షణ

ఇస్రో అధ్వర్యంలో ఏవియేషన్ అకాడమీ ఒప్పందం

- సీఎం రేవంత్‌రెడ్డితో ఇస్రో చైర్మెన్ సోమనాథ్ బృందం భేటీ

-వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరించాలని ఆదేశం

-హైదరాబాద్‌బ్యూరో

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. వివరాలు 2లో



### జాబ్ క్యాలెండర్ ప్రకారం

## ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తాం : రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలోని ఖాళీ పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తామని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. గ్రూప్-1 ఉద్యోగాలకు అదనంగా రెండేండ్ల వయోపరిమితి అమలు చేయబోతున్నామని తెలిపారు.



## శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..

వచ్చే మార్చి 1వ తేదీ నుండి 11 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ప్రకటించారు. బుధవారం సాయంకాలం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పరిపాలనా భవనములోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు. సీఐ ప్రసాదరావు, ఎస్సై లక్ష్మణరావు సమావేశంలో పాల్గొన్నారు. వివరాలు 2లో




## అధ్యక్షా!

నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

అభివృద్ధి పనులకు నిధులు కోరతాం

పెండింగ్ బిల్లులు, గ్రామాల్లో సమస్యలపై విన్నవిస్తాం

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి బడ్జెట్ ప్రవేశపెట్టనుండటంతో అటు ఎమ్మెల్యేలతో పాటు, ఇటు ప్రజలు అభివృద్ధి పనుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తిపై ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీకి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేల్లో సగానిపైగా కొత్తవారే ఉన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఏం మాట్లాడతారని 'ఆంధ్రజ్యోతి' శాసన సభ్యులను అడిగింది. వారు లేవనెత్తే అంశాలు వారి మాటల్లోనే..

మహబూబ్‌నగర్

ఉమ్మడి జిల్లా ప్రగతి కోసం కృషి చేస్తా

అసెంబ్లీ బడ్జెట్ సమావే శా ల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రగతి కోసం కృషి చేస్తా. జిల్లా సమస్యలను ప్రభుత్వం దృషికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తా. ప్రధానంగా పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూ ర్తి కోసం నిధులు మంజూరు, పనులు వేగవంతంగా జరిగేలా ప్రభుత్వాన్ని కోరతా. విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నిధులు మంజూరు చేస్తా. వివరాలు 2లో



## జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన బిహార్ ఎమ్మెల్యేలు

ఆంధ్ర- తెలంగాణ సరిహద్దులోని నాగర్‌కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రాన్ని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్వర్యంలో 17 మంది బిహార్ ఎమ్మెల్యేల బృందం సందర్శించింది.

జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన బిహార్ ఎమ్మెల్యేలు వివరాలు 2లో

శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో బిహార్ ఎమ్మెల్యేల బృందం

## కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

### - 17న హాజరుకావాలని ఆదేశం




న్యూఢిల్లీ : మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. వివరాలు 2లో

# అధ్యక్షా!

నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
అభివృద్ధి పనులకు నిధులు కోరతాం
పెండింగ్ బిల్లులు, గ్రామాల్లో సమస్యలపై విన్నవిస్తాం
ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి బడ్జెట్ ప్రవేశపెట్టనుండటంతో అటు ఎమ్మెల్యేలతో పాటు, ఇటు ప్రజలు అభివృద్ధి పనుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తిపై ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీకి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేల్లో సగానిపైగా కొత్తవారే ఉన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఏం మాట్లాడతారని 'ఆంధ్రజ్యోతి' శాసన సభ్యులను అడిగింది. వారు లేవనెత్తే అంశాలు వారి మాటల్లోనే..

**మహబూబ్‌నగర్**

ఉమ్మడి జిల్లా ప్రగతి కోసం కృషి చేస్తా

అసెంబ్లీ బడ్జెట్ సమావే శా ల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రగతి కోసం కృషి చేస్తా. జిల్లా సమస్యలను ప్రభుత్వం దృషికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తా. ప్రధానంగా పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూ ర్తి కోసం నిధులు మంజూరు, పనులు వేగవంతంగా జరిగేలా ప్రభుత్వాన్ని కోరతా. విద్య, వైద్యం అందిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నిధులు మంజూరు చేస్తా.

– మంత్రి జూపల్లి కృష్ణారావు

అభివృద్ధి పనులపై ప్రస్తావిస్తాను

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు గ్యారంటీలను అమలు చేశాం. మరో రెండు గ్యారంటీలకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయమై ప్రస్తావిస్తాను. ఆర్థిక వ్యవస్థ గాడిన పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వంలో మాదిరిగా అనవసరపు ప్రాజెక్టులను టేకప్ చేసి, డబ్బులు వృథా చేయకూడదని విన్నవిస్తాను.

– యెన్నం శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే

100 పడకల ఆస్పత్రి కావాలి

గత ప్రభుత్వంలో పెండింగ్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. కరివెన రిజర్వాయర్‌ను పూర్తి చేయలేదు. కోయిల్‌సాగర్ ఆయకట్టు పెంచలేదు. ఆ పనులన్నీ పూర్తి చేసేలా బడ్జెట్‌లో పెట్టేందుకు అడుగుతాం. దేవరకద్రలో 100 పడకల ఆస్పత్రి, కొత్తకోటలో 50 పడకల ఆస్పత్రి, నియోజకవర్గ కేంద్రంలో చాలా రోజులుగా డిమాండ్ ఉన్న డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం ఇప్పటికే సీఎం దృష్టికి తీసుకెళ్లాను. వాటిని మంజూరు చేయిస్తాను.

– జి.మధుసూదన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే

పెండింగ్ బిల్లులపై దృష్టి

వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి రూ.250 కోట్ల మేర పెండింగ్ బిల్లులు ఉన్నాయి. మెడికల్ కాలేజీకి రూ.64 కోట్లు, రోడ్లకు రూ.26 కోట్ల బిల్లులను ఈ సమావేశాల్లో మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తున్నాం. వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లో రోడ్ల విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతా. గ్రామాల్లో డెవలప్‌మెంట్, సర్పంచులకు పెండింగ్ బిల్లులపై ప్రస్తావిస్తాను.

– తూడి మేఘారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే

పునరావాస సమస్యపై ఫోకస్

మక్తల్ నియోజకవర్గంలో నిర్మించిన ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా పునరావాస సమస్య తీవ్రంగా వేధిస్తోంది. గత ప్రభుత్వం వారికి పెండింగ్ పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బడ్జెట్ సమావేశాల్లో పునరావాస సమస్యలు పరిష్కరించాలని, పరిహారం ఇవ్వాలని కోరబోతున్నాం. అలాగే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఇప్పటికే సీఎం దృష్టికి తీసుకెళ్లాను. బడ్జెట్‌లో మంజూరు చేయించుకుంటాను.

**– వాకిటి శ్రీహరి, మక్తల్ ఎమ్మెల్యే**

**జీఓ 69 సాధిస్తాం..**

నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం(జీవో 69) ద్వారా నియోజకవర్గంలోని 1.5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తాం. ఈ అంశాన్ని బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తా.

**– చిట్టెం పర్ణికారెడ్డి, నా.పేట ఎమ్మెల్యే**

**నిధులు కేటాయించాలి**

అలంపూర్ నియోజకవర్గంలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మకుంట, జూలకల్, వల్లూరు రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు అడుగుతా. ఆర్డీఎస్ కెనాల్‌ను డీ40 వరకు కాంక్రిట్‌తో ఆధునికీకరించాలి. డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి. గురుకులాలకు భవనాలు మంజూరు చేయాలి.

**– విజయుడు, అలంపూర్ ఎమ్మెల్యే**

సాగునీటి అంశాన్ని ప్రస్తావిస్తా

ఎంజీఎల్ఐ పథకం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలనేది నా ఆకాంక్ష. ఈ డిమాండ్‌ను అసెంబ్లీలో ప్రస్తావిస్తా. కల్వకుర్తి, ఆమన్‌గల్‌లో వంద పడకల ఆస్పత్రులు నిర్మించాల,



ఆమన్‌గల్‌లో డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతా.

**– కశిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే**

అదనపు రిజర్వాయర్లు నిర్మించాలి

ఎంజీఎల్ఐ పథకంలో మెట్ట భూములకు నీరందడం లేదు. డిస్ట్రిబ్యూటరీ వ్య వస్థ, అదనపు రిజర్వాయర్ల నిర్మాణాన్ని చే పట్టాలని, గ్రామీణ రోడ్లు బాగు చేయాలని, పాఠశాలలను సరిగా నిర్వహించాలని కోరుతా.

– కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే

నిధులివ్వాలని అడుగుతా

గత ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. సీఎం ప్రత్యేక నిధుల కింద గద్వాల మునిసిపాలిటీకి రూ.50 లక్షలు, గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఆ నిధులను ప్రస్తుత ప్రభుత్వం ఆపింది. గతంలో మంజూరైన పనులు, నిధులు ఇవ్వాలని అడుగుతా

**– బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే**

భూముల ఆక్రమణను తెలుపుతా

బల్మూరు మండలం అనంతవరం వద్ద ఆనకట్ట నిర్మాణాన్ని చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు, ఆంధ్ర ప్రాంతం వారు ఆక్రమించుకున్నారు. వాటిపై విచారణ చేయాలని కోరతా. విద్యా సంస్థలు నెలకొల్పాలని అడుగుతా.

– చిక్కుడు వంశీకృష్ణ, అచ్చంపేట ఎమ్మెల్యే

## జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తాం : రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలోని ఖాళీ పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తామని.. త్వరలోనే గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. గ్రూప్–1 ఉద్యోగాలకు అదనంగా రెండేండ్ల వయోపరిమితి అమలు చేయబోతున్నామని తెలిపారు. సచివాలయం సమీపంలోని అంబేడ్కర్ మెమోరియల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సింగరేణి జాబ్ మేళాలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 441 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదని అన్నారు.సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల వయసు పెంపుపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల భవిష్యత్ ఆనందకరంగా ఉండాలన్నారు. తెలంగాణలో ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగుల కళ్లలో ఆనందం నింపుతామని తెలిపారు. సింగరేణి గుర్తింపు సంఘంతో చర్చించి అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన బిహార్ ఎమ్మెల్యేలు

ఆంధ్ర– తెలంగాణ సరిహద్దులోని నాగర్‌కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రాన్ని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్వర్యంలో 17 మంది బిహార్ ఎమ్మెల్యేల బృందం సందర్శించింది.

జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన బిహార్ ఎమ్మెల్యేలు

శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో బిహార్ ఎమ్మెల్యేల బృందం

దోమలపెంట, ఫిబ్రవరి 7 : ఆంధ్ర– తెలంగాణ సరిహద్దులోని నాగర్‌కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రాన్ని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్వర్యంలో 17 మంది బిహార్ ఎమ్మెల్యేల బృందం సందర్శించింది. వారికి జలవిద్యుత్ కేంద్రం పనితీరును జెన్‌కో సీఈ సూర్యనారాయణ వివరించారు. ఇంతటి అద్భుతమైన విద్యుత్ కేంద్రం తెలంగాణలో ఉండటం దేశానికే గర్వకారణమని బిహార్ ఎమ్మెల్యేల బృందం కొనియాడింది. విద్యుత్ కేంద్రం సాంకేతిక అంశాలను వారికి ఇంజనీర్లు వివరించారు. అంతకు ముందు శ్రీశైలం మల్లికార్జున స్వామిని వారు దర్శించుకున్నారు. దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో దోమలపెంట ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున్, నాయకులు ఉన్నారు.

## శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..

%వచ్చే మార్చి 1వ తేదీ నుండి 11 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ప్రకటించారు. బుధవారం సాయంకాలం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పరిపాలనా భవనములోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు. సీఐ ప్రసాదరావు, ఎస్సై లక్ష్మణరావు సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యంగా ఈ సమావేశంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, మంచినీటిసరఫరా, క్యూలైన్ల నిర్వహణ, ఆరుబయలు ప్రదేశాలలో విద్యుద్దీకరణ, తాత్కాలిక శౌచాలయాల ఏర్పాట్లు, పాతాళగంగలో ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ జిల్లాయంత్రాంగం పూర్తి సహాయ సహకారాలతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఉత్సవాలలో సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు. అన్ని వైదిక కార్యక్రమాలు కూడా నిర్ణయించుకున్న సమయానికే ఖచ్చితంగా ప్రారంభమయ్యేవిధంగా వైదిక సిబ్బంది జాగ్రత్తగా వహించాలన్నారు.

ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. పోలీస్ శాఖ సూచనల మేరకు ఉత్సవాలలో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు రికవరి వ్యాన్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా మరో రెండు రికవరివ్యాన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాతాళగంగలో నీటిమట్టం తగ్గుతున్న కారణంగా ఎప్పటికప్పుడు పుణ్యస్నానాల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా పాతాళగంగ స్నానఘట్టాల ఎగువభాగంలో జల్లు స్నానానికి ఏర్పాటు చేయాలన్నారు. పాతాళగంగలో శౌచాలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. పాతాళగంగ స్నాన ఘట్టాల వద్ద పారిశుధ్య నిర్వహణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా అదనంగా మరిన్ని తాత్కాలిక శౌచాలయాలను ఏర్పాటు చేయాలన్నారు.

కనీసం 200 నుంచి 300 దాకా అదనపు శౌచాలయాల ఏర్పాటు ఉండాలన్నారు. ఉత్సవాలలో అన్ని క్యూలైన్ల వద్ద, అడ్డుకౌంటర్ల వద్ద మరియు అవసరమైన ఇతర ప్రదేశాలలో దృఢమైన బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ల నిడివిని గత సంవత్సరం కంటే కూడా వీలైనంత మేరకు పెంపుదల చేయాలనీ సూచించారు. అన్ని ప్రదేశాలలో కూడా ఎలక్ట్రికల్ వైరింగును విధిగా పరిశీలించాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అవసరమైతే వైరింగుకు తగు మరమ్మతులు చేయాలన్నారు.ఉత్సవాలలో మార్గసూచికలను, సమాచార బోర్డులను అన్ని చోట్ల కూడా అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైనచోట్ల ఆంగ్ల, కన్నడ, హిందీ భాషలలో కూడా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్, శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు.ఉత్సవాలలో తగినంత మేరకు అడ్డుప్రసాదాలను సిద్ధం చేసుకోవాలని ఆలయవిభాగాన్ని ఆదేశించారు.

ఉత్సవ సమయాలలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పారిశుద్ధ్యం, పోలీస్, వైద్య ఆరోగ్యం, మొదలైన సిబ్బంది అందరికి విధినిర్వహణ సమయంలో వారు విధులు నిర్వహిస్తున్న ప్రదేశానికే అల్పాహారం, భోజనాలను పంపే ఏర్పాట్లు చేయాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. దీనివలన విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమయం వృథాకాకుండా ఉంటుందన్నారు. అన్ని విభాగాల వారు కూడా ఇప్పటికే సిద్ధం చేసుకున్న ప్రణాళిక అనుసరించి ఉత్సవాలలో ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

## పైలెట్లకు అధునాతన శిక్షణ

–పైలెట్లకు అధునాతన శిక్షణ
ఇస్రో అధ్వర్యంలో ఏవియేషన్ అకాడమీ ఒప్పందం
– సీఎం రేవంత్‌రెడ్డితో ఇస్రో చైర్మెన్ సోమనాథ్ బృందం భేటీ
–వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరించాలని ఆదేశం
–హైదరాబాద్‌బ్యూరో

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్‌ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఎన్‌ఆర్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై శిక్షణ ఇస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందనీ, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారనీ, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్‌లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామనీ, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం ఆరా తీసారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపు ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. అలాగే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్–వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతాల్లోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్న అవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

# అంగన్వాడీలకు అత్యధిక వేతనం ఇచ్చే రాష్ట్రాల్లో ఏపీ..

న్యూఢిల్లీ: అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు అత్యధిక గౌరవ వేతనం అందించే అయిదు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో అంగన్వాడీలకు సగటున 7 వేల రూపాయల చొప్పున అత్యధిక నెలసరి వేతనం చెల్లిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ, హర్యానా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటక ఉన్నట్లు ఆమె గణాంకాలతో సహా వెల్లడించారు.

రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు నెలకు రూ. 7,000, హెల్పర్లకు రూ. 4,750 చొప్పున అదనపు గౌరవ వేతనం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యధిక గౌరవ వేతనం చెల్లిస్తున్న రాష్ట్రాల జాబితాలో మొదటి రెండు స్థానాల్లో తెలంగాణ, హర్యానా ఉండగా ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో అంగన్వాడీ వర్కర్లకు రూ.7వేల అదనపు గౌరవ వేతనం అందిస్తున్నప్పటికీ, అక్కడ హెల్పర్లకు కేవలం రూ.3500 మాత్రమే చెల్లిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ హెల్పర్లకు అత్యధిక గౌరవ వేతనం అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉన్నట్లు మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు అందిస్తున్న గౌరవ వేతనం 2018, అక్టోబర్ 1 నుంచి పెంచినట్లు మంత్రి తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు రూ. 3 వేలు నుంచి రూ. 4500 వరకు, మిని సెంటర్ల అంగన్వాడీ వర్కర్లకు రూ.2250 నుంచి రూ.3500 వరకు, అలాగే అంగన్వాడీ హెల్పర్లకు రూ.1500 నుండి రూ.2250 వరకు పెంచినట్లు తెలిపారు. ప్రతిభ ఆధారిత ప్రోత్సాహం కింద హెల్పర్లకు నెలకు రూ. 250, వర్కర్లకు రూ.500 అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అంగన్వాడీ సేవలను ప్రోత్సహిస్తూ తమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన సాక్షం అంగన్వాడీ, పోషన్ 2.0 మార్గదర్శకాల ప్రకారం 50 శాతం సూపర్వైజర్ పోస్టులు 5 సంవత్సరాలు అనుభవం కలిగిన వర్కర్లతో అలాగే 50 శాతం అంగన్వాడీ వర్కర్ల పోస్టులు 5 సంవత్సరాలు అనుభవం కలిగిన హెల్పర్లతో భర్తీ చేస్తూ అంగన్వాడీలకు ఉద్యోగోన్నతి కల్పిస్తున్నట్లు ఇరానీ తెలిపారు. అంగన్వాడీలకు 20 రోజులు వార్షిక సెలవులకు అదనంగా 180 రోజులు మెటర్నిటీ, 40 రోజులు అబార్షన్/ మిస్ క్యారేజ్ పెయిడ్ లీవ్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు.సామాజిక భద్రత బీమా పథకాల కింద వారికి జీవిత



బీమా, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి శ్రమ్ యోగి మన్ ధన్ యోజన పథకం కింద వాలంటరీ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంకు అర్హులైన అంగన్వాడీలను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కోరినట్టు మంత్రి తెలిపారు. డిజిటల్ సేవలు, పారదర్శకత ప్రోత్సహించేలా అంగన్వాడీలకు ట్యాబ్‌లు అందించి ఇంటర్నెట్ సౌకర్యం కోసం ఏడాదికి రూ.2 వేలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

దేశవ్యాప్తంగా 2023 డిసెంబర్ 31 నాటికి 13,48,135 అంగన్వాడీ వర్కర్లు, 10,23,068 హెల్పర్లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 55188 అంగన్వాడీ వర్కర్లు, 42097 హెల్పర్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు. అంగన్వాడీ సేవలు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం అయినప్పటికీ పథకం అమలు చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలదే. అలాగే మినీ అంగన్వాడీ సెంటర్లు ప్రధాన అంగన్వాడీ సెంటర్లుగా ఉన్నతీకరిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే 2024–25 మధ్యంతర బడ్జెట్ లో ఆయుష్మాన్ భారత్ స్కీం కింద అంగన్వాడీలను చేరుస్తూ రూ. 5లక్షలు ఫ్యామిలీ హెల్త్ కవరేజ్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**తిరుపతి ఐఐటికి 1091 కోట్లు విడుదల**

తిరుపతి ఐఐటి క్యాంపస్ శాశ్వత భవనం నిర్మాణానికి సంబంధించిన సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1091.75 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ పేర్కొన్నారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రికరింగ్, నాన్ రికరింగ్ ఖర్చుల కోసం ఇప్పటివరకు రూ.190.17 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే ఐఐటీ తిరుపతి క్యాంపస్ తొలిదశ కింద చేపట్టిన శాశ్వత భవనాల నిర్మాణం పూర్తి చేసి యాజమాన్యానికి అప్పగించినట్లు మంత్రి తెలిపారు.

## కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు




### 17న హాజరుకావాలని ఆదేశం

న్యూఢిల్లీ : మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఈ నెల 17న వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు, కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు ఇవ్వడంపై ఆప్ స్పందించింది. న్యాయస్థానం జారీ చేసిన ఆర్డర్‌ను అధ్యయనం చేస్తున్నామని.. అందుకు తగినవిధంగా చర్యలు తీసుకుంటామని ఆప్ నేత జాస్మిన్ షా తెలిపారు. ఈ కేసులో ఈడీ ఇప్పటికే ఐదుసార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తొలుత నవంబరు 2న, ఆ తర్వాత డిసెంబరు 21, జనవరి 3, జనవరి 18న, ఫిబ్రవరి 2న తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. కానీ, వివిధ కారణాలు చూపి ఆయన వాటిని తిరస్కరించారు. ఇవి చట్ట విరుద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను విచారణకు పిలుస్తున్నారని కేంద్రంపై కేజ్రీవాల్ విమర్శలు చేశారు

## అమీర్ పేట్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా రాజేందర్



కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో నూతనగ్రామ కమిటీ ఎన్నిక

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం//ఫిబ్రవరి 07

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షునిగా రాజేందర్ ని ఎన్నుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి యాదయ్య మరియు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అమీర్పేట్ గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎర్ర నవీన్ కుమార్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రమాదవశాత్తు కరెంటు తీగ తగిలి వ్యక్తి మృతి

.శోకసంద్రంలో గ్రామస్తులు....

ప్రజా గొంతుక న్యూస్//జనగామ జిల్లా// నర్మెట్ట మండలం



ఈ రోజు తెల్లవారుజామున అమ్మాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ తో మృతిచెందినాడు. వివరాల్లోకి వెళ్తే, అమ్మాపురం గ్రామానికి చెందిన సలేంద్ర యాదగిరి %బా/శీ%:పెద్ద ఐలయ్య, వయసు: 45 సంలు అతను అదే గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించుకుంటున్నాడు. అందుకు ఈరోజు తెల్లవారుజామున ఒక కూలీ వ్యక్తిని పెట్టుకొని కరెంటుతో నడిచే ఇసుక జాలిపట్టే మిషన్ తో ఇసుక జాలి పడుతుండగా అందాజ 3.30 గంటలకు ఇసుక కుప్ప ఎక్కువ అవ్వడంతో జాలి పట్టే మిషన్ ను పక్కకు జరపడానికి యాదగిరి గడ్డపార మిషన్ కింద పెట్టి పక్కకి జరుపుతుండగా ఇట్టి మిషన్ కు కరెంటు సప్లై ఉన్న వైరు యాదగిరి పట్టుకున్న గడ్డపార కింద పడి బలంగా భూమికి ఒత్తగా వైర్లు తెగి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందినాడు. మృతుడికి ఇద్దరు కొడుకులు కలరు. మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మెరకి నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ గారు కేసు నమోదు చేసినారు.

## ఇఫ్కో సంస్థ వారి ఫీల్డ్ డే కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల పట్టణంలోని యేకిన్ పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇఫ్కో సంస్థ వారు నానో యూరియా అలాగే డి.ఎ.పి వాడకల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఇఫ్కొ సంస్థ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ... ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ (ఇఫ్కో) అనేది ఎరువులను తయారు చేసి మార్కెట్ చేసే భారతీయ సహకార సంస్థ. 1967లో స్థాపించబడింది అలాగే న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయం ఉంది, ఇది ప్రపంచంలోని అతిపెద్ద సహకార సంస్థలలో ఒకటి, దాదాపు 35 వేల సభ్యుల సహకార సంఘాలు 50 మిలియన్లకు పైగా భారతీయ రైతులకు చేరువయ్యాయి. భారతదేశం అంతటా ఇఫ్కో ఐదు ప్లాంట్లు మరియు 20 కి పైగా రాష్ట్ర కార్యాలయాలను కలిగి ఉన్నాయని తెలిపారు.ఆనంతరం రైతులతో యూరియా వాడకం పై అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ... రైతులు అధికంగా మోతాదుకు మించి యూరియా గుళికలు వాడడం ద్వారా గుళికలు నేరుగా పంట పొలానికి చేరడం లేదని, గుళికలు వేసిన తరువాత ఆ గుళికలు గాలిలో అలాగే నీటిలో కలిసి 40 శాతం వరకు ఆవిరైతున్నయని, అలాగే వాటి ద్వారా పంటకి ఎక్కువగా పురుగు రావడం జరుగుతుందని తెలిపారు.అలాగే యూరియా ఎక్కువ వాడకం వలన పంట దిగుబడి తగ్గి భూమిలోని పోషకాలు వంటివి నసించి పోతున్నయన్నారు.నానో యూరియా (లిక్విడ్) వరి పంట వేసిన 30 రోజుల నుండీ పిచికారి చేయొచ్చని ఇలా చేదం వలన వరి పంట ఆకుల పై పడటం వలన రైతులకు ఎటువంటి నష్టం జరగదని, దీనిని పురుగు మందులో కూడ కలిపి పిచికారి చేసుకోవచ్చని, ఇలా నానో యూరియా వాడటం ద్వారా వరి దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే డి.ఎ.పి ని కూడ పిచికారి చేసుకోవచ్చని, ఇఫ్కో కంపెనీలో పురుగు మందు అలాగే అగ్గితెగులు, ఉల్లికోడు, దోమ కాటు వంటి వాటికి కూడ మందులు అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించి చెప్పారు.ఆనంతరం పాక్స్ ఛైర్మెన్ మాట్లాడుతూ ఇఫ్కో మేనేజర్ చెప్పిన విధంగా నానో యూరియా వాడకం వలన వరి పంటలో మంచి దిగుబడిని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో ఇఫ్కో మేనేజర్ శ్రీధర్, ప్రాథమిక సహకార సంఘం సీఈఓ.బాబా, ప్యాక్స్ ఛైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, డైరెక్టర్ లు పి.నర్సారెడ్డి, వి.సాగర్ అలాగే రైతులు పాల్గొన్నారు.

## ఇందూరి సత్యంను సన్మానించిన నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని బిజెపినాయకుడు ఎందుకు సత్యం పై బిజెపి పార్టీ సస్పెన్షన్ ఎత్తివేసిన సందర్భంగా చిరు సన్మానం చేసిన బిజెపి నాయకులు తులసి కృష్ణ, కరణ్ సింగ్, గిన్నెల విద్యాసాగర్ మరియు బిజెపి నాయకులు తులసి కృష్ణ కరణ్ సింగ్ మాట్లాడుతూ ఇందూరి సత్యం పార్టీకి చాలాసేవ చేశారని బిజెపి కౌన్సిలర్ గా మూడుసార్లు హైట్రిక్ విజయం సాధించి వార్డు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ 35 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కార్యకర్తగా అయోధ్య కర సేవకునిగా ఉద్యమంలో ఢిల్లీలో ధర్నాలు చేశారు బాల్యం నుండే కర సేవకునిగా ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన నాయకుడు ఇందూరి సత్యం అని కొనియాడారు ఇందూరి సత్యం రాకతో మళ్ళీ కురలో బిజెపి పునర్బయోగం రావాలని కోరుకుంటున్నారు.

# పదవికే విరమణ.... ప్రజాసేవకు కాదు





పల్లె ప్రగతి ఫలాలు పల్లెలకు చేర్చారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దారు

హరితహారంలో భాగంగా మొక్కలు నాటి హరిత విప్లవానికి నాంది పలికారు

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం //ఫిబ్రవరి 07

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ సర్పంచ్లను ఘనంగా సన్మానించారు

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...ప్రపంచాన్ని వణికించిన కరణను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు మీ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించారు నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, ట్రాలీలు,ట్యాంకర్లు, ట్రాక్టర్లు, వైకుంతధామాలు, క్రీడా ప్రాంగణాలు, ఏర్పాటు చేశారు

ఐదేళ్ల పదవి కాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారుగ్రామాల ప్రథమ పౌరులుగా మీ సేవలు...మీ సేవలకు గుర్తింపుగా రిజర్వేషన్లను అన్ని అవకాశాలు మళ్లీ కలిసి వచ్చి తిరిగి ప్రజా క్షేత్రంలో రావాలని ఆకాంక్షించారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

### కేసీఆర్? అసమర్థతతోనే కృష్ణా నీళ్లలో

# తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం జరిగింది: జిఎంఆర్

-కమీషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు.

- తెలంగాణకు రావాల్సిన 551 టీఎంసీల వాటా 299 తగ్గడానికి కారణం కేసీఆర్

దేవరకద్ర (ప్రజా గొంతుక):వికె



మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కృష్ణ రివర్ మేనేజ్మెంట్ కు ప్రాజెక్టుల అప్పగింతపై బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జీఎంఆర్) ఈ సందర్భంగా మాట్లాడుతూ...కమీషన్లకు కక్కుర్తి పడి కేసీఆర్ నీటి వాటాల్లో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. కృష్ణా బోర్డుకు తాము ప్రాజెక్టులను అప్పగించలేదని పేర్కొన్నారు, కాళేశ్వరం, మిషన్ భగీరథ, విద్యుత్ రంగంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన దోపిడీ బయటపడుతుండడంతో దోపిని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా రివర్ మేనేజ్?మెంట్? బోర్డుకు ప్రాజెక్టులు ఇవ్వడానికి తాము ఒప్పుకోలేదన్నారు.తెలంగాణకు నీటి కేటాయింపుల్లో మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీనే. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించిది కూడా బిఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు.ఉమ్మడి ఏపీలో 60 ఏండ్లు కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం కన్నా పదేండ్ల కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని గణాంకాలతో సహా వివరించారు, కేసీఆర్? అసమర్థతతోనే కృష్ణా నీళ్లలో తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని. సహజ న్యాయసూత్రాలు, పరీవాహక ప్రాంతం, కరువు ప్రభావ ప్రాంతం ఇలా ఏ ప్రాతిపదిక తీసుకున్న ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణకు వాటాగా 551 టీఎంసీలు, ఏపీకి 260 టీఎంసీల నికర జలాలు దక్కాల్సి ఉన్న, అందుకు విరుద్ధంగా ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు ఇచ్చేలా 2015లో చేసుకున్న ఒప్పందంపై అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సంతకం చేసింది. దీంతో నీటి కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్ తో కుమ్మక్కై కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టారని వివరించారు.కాంగ్రెస్?అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించినట్లు కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, ముఖ్యమంత్రి , ఇరిగేషన్?శాఖ మంత్రిగా కేసీఆర్ 2023 -24 బడ్జెట్?ప్రతిపాదనల్లోనే కేఆర్ఎంబీకి శ్రీశైలం, నాగార్జునసాగర్? ప్రాజెక్టులు అప్పగిస్తున్నట్లు ప్రతిపాదిస్తూ.. బోర్డు నిర్వహణకు, వన్?టైం సీడ్?మనీ కింద రూ.200 కోట్లు కేటాయించారని జియంఆర్ తెలిపారు. కేఆర్ఎంబీకి నిధులు ఇస్తూ బడ్జెట్ కేటాయించిన దస్తావేజులను బయటపెట్టారు.కేసీఆర్, జగన్? ప్రగతి భవన్?లో ఏకాంతంగా మాట్లాడుకున్న తర్వాతనే రాయలసీమ ఎత్తిపోతలకు బీజం పడి, తెలంగాణకు కృష్ణా నది నుంచి గ్రావిటీ ద్వారా వచ్చే 8 టీఎంసీలను రాయలసీమకు మళ్లించేలా ఇద్దరు కలిసి కుట్ర చేసి, తెలంగాణకు కెసిఆర్ అన్యాయం చేశారని తెలిపారు. 2020 జనవరిలో కేసీఆర్, జగన్? సమావేశమైతే అదే ఏడాది మే నెలలో శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీలు తరలించే రాయలసీమ ఎత్తిపోతలకు ఏపీ ప్రభుత్వం జీవో ఇచ్చిందని. కేంద్రం అపెక్స్? కౌన్సిల్? సమావేశానికి పిలిచినా ఆ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే దాకా వెళ్లకుండా జగన్?కు కేసీఆర్ సహకరించడని, ఈ కారణంగా ఏపీ ప్రభుత్వం పనులు చేసుకుంటూ పోయిందని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో న్యాయంగా దక్కాల్సిన కృష్ణా నీటి వాటా దక్కకుండా చేసిందే కేసీఆర్? ప్రభుత్వమని మండిపడ్డారు. బిఆర్ఎస్ విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరని తెలిపారు.ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే విషయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్ర కుమార్ గౌడ్ , బెన్హర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, ఐ న్ టీ యు సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి , అంజల్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఫాహిం తదితరులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లి లో తెలంగాణ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం రోజున కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ప్రారంభించారు.గ్రామ పంచాయతీ నుండి ర్యాలీగా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 7వ నుండి 15వ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు,అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా అవగాహన కల్పిస్తారనీ, శిథిలాస్థకు చేరిన ప్రభుత్వ భవనాల తొలగింపు, ఉపయోగపడని బావులను పూడ్చివేయడం,రోడ్లు,ఓవర్ హెడ్ ట్యాంకులను శు భ్రపరచడం,ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం వంటి పనులు చేపడుతారు.మురుగు కాలువల్లో వ్యర్థపు నీరు నిల్వ ఉండకుండా పూడిక తీయడం, వీధుల్లో గుంతలను పూడ్చడం, దోమలు వృద్ధి చెందకుండా రసాయనం పిచికారీ చేయడం వంటివి స్పెషల్ డ్రైవ్‌లో చేయనున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హకీమ్,కరోబార్ అంజయ్య,డాక్టర్ ప్రతిష్ట ,అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి,లక్ష్మి,వనజ ,ఆశ వర్కర్ శ్వేత, కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సైధు గంగాధర్, ఇంద్రాల హరీష్,ఇంద్రాల అశోక్,కొమ్ము శంకర్, పంచాయతీ సిబ్బంది శ్రీధర్,గంగారెడ్డి తదిదరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి. బల్క సుమన్




### -బొంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని స్థాయికి మించి అసభ్య పదజాలంతో దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని బొంపల్లి గ్రామ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో పరిగి, మహబూబ్నగర్ ప్రధాన రోడ్డుపై బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా సంపాదించిన సొమ్మును చూసుకొని సుమన్ ఇష్టమొచ్చినట్లు సీఎంపై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. పదవి లేక బాల్క సుమన్ పిచ్చిపట్టి సీఎంపై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రజలు సుమన్ కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాకలను బాల్క సుమన్ ఉపసంహరించుకోని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం బాల్ రాజ్, కుర్వ రమేష్, బషీర్, ప్రభాకర్, గుడిసే రాములు, బోయిని చంద్రశేఖర్, కలిమ్, అప్పగాళ్ల రమేష్, ఉదన్ రావు పల్లి యాదయ్య, చాకలి భాస్కర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## మల్లంపేట్ లోని 24వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు..





ప్రజా గొంతుక న్యూస్/దుండిగల్ రంగారెడ్డి జిల్లా. బ్యూరో చీఫ్ సురేష్..

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాం. టిఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీలోని మల్లంపెట్ గ్రామం 24వార్డులో రూ.74 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీ మరియు తదితర నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు మరియు స్థానిక కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు మరియు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, సీనియర్ నాయకులు ఎంబరి ఆంజనేయులు, బీఆర్ఎస్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, 24వ వార్డు ప్రెసిడెంట్ జి.రమేష్, మాజీ వార్డు సభ్యులు జీ.నరసింహ, బాల క్రిష్ణ, తిరుపతమ్మ, నాయకులు కుంట్ల నందు, కొండ కోటేష్, శోభన్, కుమార్, దప్పు రము,రాజు, ప్రశాంత్, శ్రీను, విజేందర్, తుకారాం, సాయి రామ్, కరుణాకర్, మనోహర్, జగపతి, రఘు, లాల్ బాబు, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

## పారిశుద్ధ కార్యక్రమ ర్యాలి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

భూపతిపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీవో సుష్మ సెక్రటరీ హరికృష్ణ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ వైస్ ఎంపీపీ మహేశ్వర్రావు రాయికల్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్ విష్ణు హరీష్ ఏఎన్ ఎమ్ జలజ మహిళ సంఘాల సిఏలు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

మల్దకల్ మండలం బిజ్జారం గ్రామంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగి మాన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గావ్ ఛలో (పల్లెకు పోదాం) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగురావ్ నామాజి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నాగురావ్ నామాజి మాట్లాడుతూ

గ్రామాలలో ఎక్కడ చూడు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధే తప్పా గత ప్రభుత్వం , ప్రస్తుత ప్రభుత్వాలు అబద్దాలతో, మోసాలతో తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దాదాపు50 కోట్ల జన్ ధన్ ఖాతాలు తెరిపించడం తో కోవిడ్ సమయంలో 500 రూపాయల ఫ్రీగా ఇవ్వడం జరిగింది, పింఛన్లు నేరుగా అకౌంట్ లోకి వేయడం జరుగుతుంది అని తెలిపారు.బూత్ కమిటీ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడి నాయకత్వంలో బలమైన భారతం నిర్మాణంలో అభివృద్ధి పథంలో ముందుకెళుతున్నది అన్నారు.బూత్ అధ్యక్షులు గ్రామాల్లో ప్రతి ఇంటి కి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించాలని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాదాపు నాలుగు కోట్ల పైగా ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేశారని అన్నారు.మహిళలకు ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా దాదాపు 10 కోట్ల కు పైగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చారని అన్నారు.ముద్ర లోన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు, ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షలు రూపాయలతో ఉచిత వైద్యం, ఉపాధి హామీ పథకం 100 రోజులను 150 రోజులకు పెంచారని, గ్రామీణ ప్రాంతంలో రోడ్లు, వీధిలైట్లు, వైకుంఠధామలు, రైతు వేదికలు అనేక అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం సహాయం వల్లనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందోడ్డి వెంకటేశ్వర రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్,తిరుపతి రెడ్డి,రాగిమాన్ రవీందర్ ,ఉలిగేపల్లి రఘు తదితరులు ఉన్నారు.



## ఎంపీడీవో కి పింఛన్ రావడంలేదనిమెమోరండం ఇచ్చిన దివ్యాంగుల సంఘం నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

చర్ల మండలం లో ఉన్న దివ్యాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి స్త్రీలకు ప్రతి నెల నెల రావలసిన పెన్షన్ రావడంలేదని రెండు నెలలు గడిచినంక ఒక నెలపింఛన్ ఇస్తున్న అధికారులు, ఒక నెల గ్యాప్ ఆ డబ్బులు ఎటు పోతున్నాయో తెలియనిది స్థితిలో ఉన్న పింఛను పొందుతున్న దివ్యాంగులు వృద్ధులు, వితంతువులు ఒంటరి స్త్రీలు కు ,అన్ని జిల్లాలలో ఉన్న పింఛనుదారులకు పింఛన్ పడినా కూడా,భద్రాది కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇతర రాష్ట్రాలకి బోర్డర్ లో ఉండడం వలన పట్టించుకునే నాధుడే కరువైనారు , కలెక్టర్ గారు చొరవ తీసుకొని ప్రతి నెల,నెల ఒకటో తారీకు పింఛన్ వచ్చేవిధంగా అధికారులను ఆదేశించాలని ,దివ్యాంగుల సంఘం నుండి కోరుతున్నారు. దివ్యాంగుల నాయకులు రేగళ్ల సుధాకర్, జి. వెంకటేశ్వర్లు, కేశవులు, నాగమణి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల:

కోరుట్ల పట్టణం లోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో కోరుట్ల టౌన్ ఎస్సై ఇంద్ర కిరణ్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల మరియు ట్రాఫిక్ రూల్స్ గంజాయి పై అవగాహన సదస్సును కల్పించారు. సైబర్ మోసగాళ్లు పంపే లింకులలో గాని ఓటిపిల పట్ల జాగ్రత్తగా ఉండాలని బ్యాంకు అధికారులు ఎప్పుడు కూడా మీ వ్యక్తిగత విషయాలను తీసుకోరు కావున ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు మేమే బ్యాంకుకు వస్తామని వాళ్లకు సమాధానం చెప్పాలని తెలిపారు.ఇలాంటి సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు సీనియర్ అధ్యాపకులు సదానందం లావణ్య సంతోష్ పోలీస్ సిబ్బంది రాజేశ్వర్ సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సాగర్ పాల్గొన్నారు.

## పాడిరైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పాడిరైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని పలువురు రైతులు ఎన్పిడిసిఎల్,సుపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ జనగామ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని అన్ని గ్రామాలలో,పట్టణంలో నివశిస్తున్న పాడి రైతులు వ్యవసాయంతో పాటు రైతులకు రెండో ఆదాయం అయిన పాడి పశువుల పెంపకం తో జీవనోపాధి ని పొందుతున్నామని,ప్రస్తుత పరిస్థితిలో పాడి వైపు రావడమే కష్టంగా ఉన్న తరుణంలో,2019 సంవత్సరం కంటే ముందు పాడిపరిశ్రమ చాలా వెనుకబడి ఉండేదని,ఇదే సమయంలో కరోనా మహమ్మారి రావడంతో చిన్న చిన్న కంపెనీ లు మూతపడడంతో చాలా మంది నిరుద్యోగులుగా మీగిలిపోయారని,వారికి ఉన్నటువంటి కొద్దో గొప్పో భూమీలో పాడిపశువులను పెంచుకుంటూ జీవనోపాధి పొందూచున్నారు.పాడిపశువుల కొరకు బావుల ఇండ్ల వద్ద పెంచే పచ్చిగడ్డి కట్ చేయడం కొరకు మిషన్,పాలు పిండడం కొరకు మిషన్,రాత్రి వేళలలో వెల్తూరు కోసం ఒక్కటి లేక రెండు బుగ్గలు వేసుకొని నడుపుకొనే సమయంలో గ్రామాలలో విధ్యుత్ అధికారులు ఈ మధ్యన ఓవర్ లోడ్ పేరుతొ బావుల వద్ద రైడింగ్ చేసి వేలకు వేలు ఫైన్ లు వేస్తున్నారు.జిల్లాలో పాడిపరిశ్రమకు పెద్ద పీట వేయాల్సింది పోయి పాడిపశువుల మీద బ్రతుకుచున్న వారి మీద గొడ్డలి పెట్టులా ఈ ఫైన్ లు వెయడం వలన పాడిపరిశ్రమలు వెనుక బడి పోయే ప్రమాదం ఉందని,కావున పాడిరైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని,రాసిన ఫైన్ లను వెంటనే రద్దు చేయాలని ఎన్పిడి.సి.ఎల్ అధికారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాల్వ రాంరెడ్డి, తిరుమలరెడ్డి,రమణారెడ్డి,నీల సోమన్న,గాండ్ల రాజు,మునిగల సంపత్,కుర్రేముల శ్రీనువాసు,నీల రత్నాకర్,సత్తు రవి,మధు,సంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గా అర్రేమ్ లచ్చు పటేల్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర మేడారం కుంభమేళాకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ బిడ్డ తాడ్వాయి మండలం, కొండపార్తి గ్రామానికి చెందిన అర్రేమ్ లచ్చు పటేల్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా నియమించడం జరిగింది.నూతన ఉత్సవ కమిటి అధ్యక్షుడు మాట్లాడుతూ నన్ను ఈ కుంభమేళా జాతరకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర దేవాదయక శాఖ మంత్రి కొండ సురేఖ కు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సితక్క)కు నా యొక్క కృతజ్ఞతలు అని తెలియజేశారు.

## శ్రీశ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి లక్ష విరాళం



–బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ప్యాటగడ్డలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ లక్ష రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి గతంలో కూడా నా వంతు సహకారాలు అందించానని గుర్తు చేశారు. మన గ్రామంలోని గుడి పునర్నిర్మాణానికి నా వంతు సహకారాలు ఇకముందు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు మాజీ ఎంపిటిసి వార్వాల అంజిలయ్య, కరణం ప్రహ్లాద రావు,డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి,సేరి రాంరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## దశలవారీగా అభివృద్ధి పనులు ఎంపీపీ పద్మా రెడ్డి!!

కల్వకుర్తి మాడ్గుల ఫిబ్రవరి 07 (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)



మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంది అని ఎంపీపీ పద్మా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని నల్లచెరువు గ్రామంలో భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి రాఘవులు,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల నిధులతో భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు ఎంపీపీ పద్మా రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి వెంకట్ రెడ్డి, కట్ట జగన్ మాదిగ, బోదాస్ వెంకటేష్,కట్ట జంగయ్య,గొర్రె మైసయ్య,కట్ట అంజయ్య,ఎల్లయ్య,నరేందర్, శివ, మహేష్,శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది

**పెద్దవంగర ఫిబ్రవరి 7(ప్రజా గొంతుక )**



గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి పెద్దవంగర అన్నారు.చిట్యాల గ్రామంలో ప్రజాపాలనాలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమన్ని ప్రారంభించడం జరిగింది.మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేసి,సైడ్ కాలువలో పూడికలు తీయడం జరిగింది.గ్రామాలలో దోమలు విపరీతంగా ఉన్నాయి కనుక దోమల నివారణకు గ్రామాలలో దోమల మందును స్ప్రే చేయించాలని కోరారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పైప్ లైన్ లికేజీలు చేయడం మరియు సైడ్ డ్రైన్ క్లీనింగ్ చేయడం,గ్రామాలలో ప్రతి రోజు నీటి సరఫరా చెయ్యాలని కార్యదర్శిలకు,స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు మహిళలు స్వచ్ఛందంగా పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆర్ ఎస్ డబ్ల్యూ ఏఈ ఎండీ.యాకుబ్,పంచాయతీ కార్యదర్శి ఆర్ రాజు,అంగన్వాడీ టీచర్లు,మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి బానోత్ ఎల్లోజీ,గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్తూరి మహేష్, ప్రజలు,ఫీల్డ్ అసిస్టెంట్ ఈదురు వెంకటనారాయణ,జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి విద్యార్థులకు పండ్లు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నియోజకవర్గంలో ప్రతి పాఠశాల కు స్వచ్ఛమైన మంచినీటి ని అందించేందుకు ప్రణాలికను రచిస్తున్నామని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# డీసీసీ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

-: పల్ల రాజేశ్వర్ రెడ్డి



తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

మండల కేంద్రంలో డిసిసి బ్యాంక్ బుధవారం చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా తరిగొప్పుల నూతనంగా నిర్మించిన డీసీసీ బ్యాంకు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో బ్యాంకు ఏర్పాటు చేశామని దీనిని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్, పిఎసిఎస్ చెర్మెన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి , ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఫ్యాక్స్ డైరెక్టర్లు అర్జుల సుధాకర్ రెడ్డి, నాగపురి కిషన్ గౌడ్,పాండ్యాల రమేష్,సుంకరి రాజయ్య, డీసీసీబీ సీఈఓ ఎండీ వజీర్ సుల్తాన్ , జనరల్ మేనేజర్ బి శ్రీధర్ , ఏజియం రాజశేఖర్ , నోడల్ ఆఫీసర్ కొటేశ్వర్, బ్రాంచ్ మేనేజర్ గణేష్, బ్యాంక్ సిబ్బంది,మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి చిలువేరి లింగం,చెర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు,మండల నాయకులు తాళ్ళపల్లి రాజేశ్వర్ గౌడ్,భూస యాదగిరి, చిలివేరు సంపత్,సుంకరి యాదగిరి, అనుబంధం సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ పరిధిలో గల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో దేవరకొండ పట్టణంలో గౌరవ ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజా గొంతుక ఫిబ్రవరి 7 దేవరకొండ జిల్లా నల్గొండ

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్తుతుల కారణంగా, నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేనందున తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తతో ఉండాలని త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. అదే విధంగా గ్రామాలలో కల్పించిన మౌలిక సదుపాయాల గురించి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటించి గుర్తించాలని తెలిపారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు పెద్ద పీట వేస్తుందని, అధికారులందరూ జవాబుదారీతనంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వం మినీ అంగన్వాడీలను ఇటీవల అంగన్వాడీ టీచర్ లుగా అప్గ్రేడ్ చేసినందున వారికి అంగన్వాడీ టీచర్ లుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ లు, పీఏసీఎస్ చైర్మన్ లు, ఎంపీటీసీలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 13న నల్లగొండ మర్రిగూడ బైపాస్ ప్రాంతంలో బి ఆర్ఎస్ నిరసన సభ



ప్రజా గొంతుక ఫిబ్రవరి 7 దేవరకొండ జిల్లా నల్గొండ

ఈ నెల 13న నల్గొండ మర్రిగూడ బైపాస్ ప్రాంతంలో జరిగే బీఆర్ఎస్ నిరసన బహిరంగ సభకు అనుమతి కోరుతూ జిల్లా ఎస్పీ చందనా దీప్తికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్,బీఆర్ఎస్ నాయకులు

## డాక్టర్ గోళ్ళ భూపతి రావు- మంజుల దంపతులను సన్మానించిన కళా భారతి సభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భద్రాద్రి కళాభారతి భద్రాచలం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 22 వ కళా భారతి నాటకోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ పర్యావరణ ప్రేమిఖులు డాక్టర్ గోళ్ల భూపతి రావు దంపతులను ను దుస్సాలువతో సన్మానించారు,వీరు గ్రీన్ భద్రాద్రి లో చేస్తున్న సేవలు,సాధించిన అవార్డ్స్ కు వీరిని అభినందించి, కళాభారతి గౌరవ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, అద్యక్షులు పాకాల దుర్గ ప్రసాద్, ఉపాద్యాక్షులు టి.సిద్ధులు, పర్యావరణ ప్రేమికులు డాక్టర్ గోళ్ళ భూపతిరావు, మంజుల దంపతులను దుస్సాలవుతో ఘనంగా సన్మానించారు, ఈ కార్య క్రమంలో డా.లక్ష్మి నారాయణ, వంశీ, రాము,రమణరావు,శ్రీనివాస్, వెంకట రెడ్డి, అజీం,నాగేశ్వర రావు, నరసింహరావు,రమేష్ మరియు రామరాజు తదితరులు పాల్గోన్నారు.

## నెల్లికల్లు గ్రామంలో బోరు వేయించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి





ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,నెల్లికల్లు గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో త్రాగునీటి వసత లేకపోవడం వల్ల గుడికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి గ తెలియజేయగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి బోరు వేయించడం జరిగింది.గ్రామంలోని ప్రజలు చాలా సంతోషంగా ఉంది అని బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని కొనియాడారు బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్ముందు కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని అన్నారు.మీ శ్రేయస్సే నాకు కొండంత బలం అని గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,ముస్తాఫ, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,నితిన్, పాతనబోయిన కోటయ్య, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, వాడపల్లి శ్రీను ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, నెల్లికల్లు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ఓను సన్మానించిన రాజకుమార్ ఫౌండేషన్




ప్రజా గొంతుక గద్వాల టౌన్...........

జోగులాంబ గద్వాల జిల్లా పౌరసరఫరాల అధికారి రేవతి ని రాజ్ కుమార్ ఫౌండేషన్ నిర్వాహకురాలు రత్నకుమారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. వీరితోపాటు పాండు, సుదర్శనం, భాస్కర్ రెడ్డి, మోషన్న ను శాలువా మోమెంటో అందజేసి సన్మానించారు. రాజ్ కుమార్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవలందించేందుకు సహకారము అందించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ముకుందరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి సర్వే బృందాలు ఏర్పాటు: జిల్లా కలెక్టర్

ప్రజా గోంతుక న్యూస్ జిల్లా కామారెడ్డి ప్రతినిధి:



ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద ప్రజలు సమర్పించిన దరఖాస్తులలో తప్పిదాలను సవరించేందుకు సర్వే బృందాలు నియమించామని, ఆ బృందాలు ఈ నెల 10 వరకు గ్రామాలలో పర్యటిస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్ అందించాలని సంకల్పించిన నేపథ్యంలో గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

## పాఠశాల ను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



ప్రజా గొంతుక/హుజురాబాద్ :

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల శ్రీ సాయి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పునర్ ప్రారంభం కోసం పాఠశాల ను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ ప్రఫుల్ దేశాయ్ ,మున్సిపల్ చైర్మన్ శ్రీ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ,కమిషనర్ బి శ్రీనివాస్,డి డబ్ల్యు ఓ సరస్వతి , ఆర్డీవో రాజు, ఎమ్మార్వో , పాఠశాల వ్యవస్థాపకులు సుత్రపు బుచ్చిరాములు ,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిని కోరడం జరిగింది

రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూరు వెంకటేష్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ 13వ వార్డులో త్రాగు నీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రజక సంఘం జిల్లా కార్యదర్శి,మాజీ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు రోజులుగా మిషన్ భగీరథ వాటర్ సక్రమంగా రాకపోవడం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి, రెండు రోజుల నుండి నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బంది ఏర్పడడంతో కాలనివాసులు, గ్రామస్తులు అనేక అవస్థలు పడుతున్నామన్నారు.రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో నీటి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి.రాములు,వెంకట్, గ్రామ పంచాయతీ సిబ్బంది యాదయ్య,రమేష్,కాలనీవాసులుఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించండి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి

ప్రజా గొంతుక
ఫిబ్రవరి 7 ఆశ్వరావుపేట



నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్ములకలపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించండి అని ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదనీ అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారు.అదే అహంకారంతో మళ్ళీ మాట్లాడుతున్నారు.అహంకారాన్ని సహించలేక నే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు.బిఆర్ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.బాల్కసుమన్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కి చెప్పు చూపించడం ఇది మీ అహంకారానికి నిదర్శనం.బాల్క సుమన్ మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలి.బాల్క సుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే త్వరలోనే జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటుతో బుద్ధి చెప్తారు.ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని బిఆర్ఎస్ నాయకులుప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలి అని తీవ్రంగా మండిపడ్డారు.

# హరీష్ రావును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెంబర్తి లో మాజీ మంత్రి హరీష్ రావును కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై చర్చించారు. భువనగిరి పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు రమణారెడ్డి, చల్ల ఇండస్ట్రీస్ అధినేత చల్ల శ్రీనివాస్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గుర్రపు బాలరాజు, ప్రతాపరెడ్డి, మధు ప్రసాద్, ఎండి అజీమ్, ముసిని రాజ్ గౌడ్, కోనేటి స్వామి, తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నాటకాల్లో కేసీఆర్ దిట్ట .. ఎన్నికలొస్తున్నందునే జలవివాదం

- ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాటకాలాడటంలో కేసీఆర్ దిట్ట అని, పార్లమెంటు ఎన్నికలు వస్తున్నందునే జలవివాదాన్ని తెరపైకి తెచ్చి సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ అన్నారు.కృష్ణానదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితిలోనూ అప్పగించబోమని అయన చెప్పారు. అసలు ప్రాజెక్టుల ఒప్పగింతకు ఒప్పుకున్నదే కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్.. కమీషన్ల కోసం ఆదరాబాదరా కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్మిషన్లు తెచ్చుకున్నారని ఆరోపించారు. అక్కడ జగన్, ఇక్కడ కేసీఆర్ ఇద్దరూ కలిసి ఈ కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు. కృష్ణా లో నీటి వాటా కోసం కనీసం కేంద్రాన్ని అడగలేదు హక్కుల కోసం డిమాండ్ చేయలేదని చెప్పారు. 69 శాతం పరివాహక ప్రాతం ఉన్నా.. నీటి వాటా సాధించలేక పోయారన? అన్నారు. దీనిపై తెలంగాణ శాసన సభలో తీర్మానం చేయలేదని, కేంద్రాన్ని కోరలేదని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఉన్న ఒక్క కేసును ఉపసంహరించుకున్నారు. హామీ ఇవ్వకుండానే విత్ డ్రా చేసుకున్నారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టు కట్టేందుకు జగన్ కు సహకరించారన్నారు.నీళ్ల, నిధులు, నియామకాలు పేరుతో కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకున్నదన్నారు. నిందమోపడం, అవినీతిని, అసమర్థతను కప్పిపుచ్చుకొనేందుకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోడూరు శివకుమార్ గౌడ్**

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో ఇటికాల బాలరాజ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపి, అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం జరిగింది. 2000 రూపాయలు వేముల శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పర సిద్ధారెడ్డి 1500 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షులు నడిమింటి బాలయ్య, అంబదాసు, ఇటికాల అభినయ్, కందుకూరి నవీన్ ,పిట్టల బాలరాజ్ , అంబాల ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అమృత హాస్పటల్ లో ఉచిత మెగా క్యాంప్




**అత్యధిక రికవరీ కేసులు నమోదు చేసిన అమృత హాస్పిటల్**

**ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 7 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం)**

అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఫిబ్రవరి 8 తారీకు నుండి ఫిబ్రవరి 10వ తారీఖు వరకు మూడు రోజులు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించబడునని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, భద్రాద్రి కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రక్కన మేథర్ బస్తి కొత్తగూడెం నందు నిర్వహించబడును. బీపీ షుగర్ దగ్గు ఆయాసం పిల్లి కూతలు ఆస్తమా ఉబ్బసం నిమ్ము టిబి గుండెపోటు పక్షవాతం కామెర్లు కిడ్నీ విష జ్వరాలు పాయిజన్ పాము కాటు యాక్సిడెంట్ కేసులు చూడబడును అని డాక్టర్ బాబురావు ఎండి%ఉ% చెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేసినారు. ఈ మూడు రోజుల మెగా క్యాంపులో ఉచిత కన్సల్టేషన్ కూడా ఏర్పాటు చేసినట్లు అతి తక్కువ ధరలో రోగానిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు 5 500 విలువగల టెస్టులు కేవలం 999 రూపాయలకే ఈ మెగా క్యాంపు ద్వారా చేయబడుతుందని చిన్నపిల్లలకు 1500 విలువగల టెస్టులు కేవలం 299 రూపాయలకే చేయబడుతుందని ప్రతి మెడిసిన్ పై మెగా క్యాంపులో 15% డిస్కౌంట్ ఉంటుందని 24 అవర్స్ డయాలసిస్ వెంటిలేటర్ సౌకర్యం కలదని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 24 గంటలు వైద్య సేవలు అందించే ఏకైక హాస్పిటల్ అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటాలని అత్యాధునిక వైద్య సదుపాయాలతో గడిచిన ఐదు సంవత్సరాలలో ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో అత్యధిక రికవరీ నమోదు చేసి భద్రాద్రి జిల్లా ప్రజల మన్ననాలను పొందిన హాస్పటల్ అమృత మల్టీ హాస్పటల్ అని ప్రతి ఒక్కరూ ఈ మెగా క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## మా గ్రామం పరిశుభ్రతకు నోచుకోలేదు



**పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు**

**కామిని పల్లి గ్రామ ప్రజలు రఘు, వెంకటయ్య**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని కామునిపల్లి గ్రామం పరిశుభ్రతకు నోచుకోలేదని గ్రామస్తులు రఘు, వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామం మారుమూల చిన్న గ్రామం కామునిపల్లి. పరిసరాల పరిశుభ్రతకు నోచుకోలేనటువంటి గ్రామం. గ్రామంలో మురికి నీరు ప్రవహిస్తుందని పలుమార్లు ఎంపీడీవో నాగవేణికి,పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇంతకుముందు గ్రామ సర్పంచ్,వార్డ్ మెంబర్లకు పలుమార్లు విన్నవించిన ఎవరు పట్టించుకోలేరు. ఇప్పుడు గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు అప్పగించారు. వారు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మురికి నీరు ప్రవహించడంతో గ్రామంలో చిన్నపిల్లలకు,ప్రజలకు అనేక రోగాలు వస్తున్నాయని ఎద్దేవా చేశారు.వెంటనే ఇప్పుడున్న ప్రత్యేక అధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉన్నారు.

## బాల్క సుమన్ అనుచిత వాక్యాలు ఖండిస్తున్న..!



**కాంగ్రెస్ యూత్ నాయకులు ఎద్దు హరీష్**

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ యూత్ నాయకులు ఎద్దు హరీష్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పై బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి, ఇలాంటి ఘటనల పునరావృతం కావద్దని కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని క్షమాపణ చెప్పాల్సిందేనని అన్నారు,

## బాల్క సుమన్ కు అధికారమత్తు వదల్లేదు....



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు.

హద్దు మీరి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుద్ధి చెప్పటం ఖాయం.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే కాంగ్రెస్ శ్రేణుల చేతిలో పరాభావం తప్పదు.ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హెూదాను ప్రజాస్వామ్య బద్ధంగా గౌరవించుకోండి.బాల్క సుమన్ నోటి దురుసు తగ్గించుకోకపోతే కాంగ్రెస్ శ్రేణులు ఆయన ఒంటి దురుసు తీరుస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు తీవ్రంగా స్పందించారు . ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నిన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా దుర్భాష పదజాలంతో దిగజారుడు మాటలు మాట్లాడిన బాల్క సుమన్ నోటి దురుసు తగ్గించుకోకపోతే కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ రెడ్డి అభిమానులు ఆయనకు తగిన సమయంలో ఒంటి దురుసు తగ్గించి బుద్ధి చెబుతారని దుయ్యబట్టారు. నిన్నటి వరకు అధికారమదంతో విర్రవీగి ఇంకా ఆ మత్తులోనే అహంకారంతో ఊగిపోతూ మాట్లాడుతున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టి ఆయన్ని ముఖ్యమంత్రి చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షమైన పాలనందుతుందని ఇది తట్టుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రబుద్ధితో అపహాసం చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు అని, బాల్కసుమన్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజల వ్యతిరేకించి ప్రతిపక్ష హెూదాలో కూర్చోబెట్టారని ఇప్పటికైనా వారు అధికారం మదం వదిలి ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హెూదాను గౌరవించి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రవర్తించాలని హితవు పలికారు. అలా కాకుండా పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే రేవంత్ రెడ్డి ఊరుకున్న ఆయన అభిమానులు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన గంటపదంగా తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**- నోరు అదుపులో పెట్టుకో**

**- మెదక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్**

**పాపన్నపేట,ప్రజా గొంతుక న్యూస్**

పదవి లేకపోయేసరికి బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ పిచ్చికుక్కలా ప్రవర్తిస్తున్నాడని మెదక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. రమేష్ గౌడ్అన్నారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మెదక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, పదవి లేకపోయేసరికి బాల్క సుమన్ పిచ్చికుక్కలా వ్యవహరిస్తున్నారని, చెన్నూరు ప్రజలు నిన్ను వద్దనుకునే ఓడించారని, బాల్క సుమన్ ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. అనంతరం బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని పాపన్నపేట ఎస్ఐ నరేష్ కు యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెట్టుకింద శ్రీధర్, పాపన్నపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పంతుల సంతోష్, పట్టణ అధ్యక్షుడు కుమ్మరి విఠల్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు గౌస్, బాబర్, కలీం, నరేందర్ గౌడ్, నరేష్, రాజశేఖర్, మనెప్ప, ఆంజనేయులు, వికాస్ , సీతానగర్ సాయిలు, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి.



**-కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్/ బచ్చన్నపేట మండలం**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని స్థాయికి మించి అసభ్య పదజాలంతో దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా సంపాదించిన సొమ్మును చూసుకొని సుమన్ ఇష్టమొచ్చినట్లు సీఎంపై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. పదవి లేక బాల్క సుమన్ పిచ్చిపట్టి సీఎంపై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రజలు సుమన్ కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాకలను బాల్క సుమన్ ఉపసంహరించుకోని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారని హెచ్చరించారు. ఈ సందర్భంగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి, అల్వాల ఎల్లయ్య, రాజేష్ ఖన్నా, జంగిటి సామి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కుర్తివాడ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**పాపన్నపేట,ప్రజా గొంతుక న్యూస్ :**

మండల పరిధిలోని కుర్తివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇదే కార్యక్రమంలో పాఠశాలకు గత 18 సంవత్సరాలుగా ప్రతి గణతంత్ర దినోత్సవం రోజు విద్యార్థుల ఆట పోటీలకు బహుమతులు అందిస్తున్న ఎల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తూరి రాజయ్య ( కుర్తివాడ) ను పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేగ్యా నాయక్, ఉపాధ్యాయులు నరేందర్ నాగభూషణం, వెంకటేశం, మనోహర్, శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్, మల్లేష్ గౌడ్, స్వరూప రాణి, భూలిబాయి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి ..



**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**

గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని గ్రామ ప్రత్యేకాధికారి భరత్ అన్నారు బుధవారం మండలంలోని పాశం వారి గూడెం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించడం గుంతలు పూరచడం మురికి నీరు నిలువ లేకుండా చూడాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆశా వర్కర్ పాశం శ్రీలత సత్యమ్మ నరేందర్ రెడ్డి సత్తిరెడ్డి జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రాజపేట, ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:**

రాజపేట మండల%శీ%లోని నేమిల దూది వెంకటాపురం బేగంపేట గ్రామాలలో కురుమ సంఘాల గ్రామ అధ్యక్షులను బుధవారం మండల అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నమిలే అధ్యక్షులుగా మాయకోటి రాజు, ప్రధాన కార్యదర్శిగా జెన్నే గణేష్, ఉపాధ్యక్షుడుగా జట్ట రాజు,సలహాదారుగా జట్ట సిద్దులు, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా మంగ శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శిగా వస్పరి సిద్ధులు, యువజన విభాగం అధ్యక్షులుగా మంగకృష్ణ, బేగంపేట అధ్యక్షులుగా బైరా పాండు, ప్రధాన కార్యదర్శిగా గోనె స్వామి, ఉపాధ్యక్షుడిగా బిక్షపతి, యువజన విభాగం అధ్యక్షులుగా అశోక్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ ప్రవీణ్ కుమార్, కన్వీనర్ వస్పరి సుధాకర్ కో–కన్వీనర్, గౌర బక్కయ్య, జూకంటి వీరయ్య, రేగి సిద్ధులు, పోసికొండ రాములు, పుప్పాల నర్సయ్య బైకని కనకయ్య, చీర మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**వికారాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్, గాంగ్యనాయక్**



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

దేశ వ్యాప్తంగా బంజారా లంబాడ ప్రజలు ఎంతో పవిత్రంగా పూజించే బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ఫిబ్రవరి 15 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దీనంగా ప్రకటించాలనీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీఎస్ జేఏసీ కన్వీనర్ గాంగ్యనాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ బంజారా ప్రజలు గత పది సంవత్సరాలుగా సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలనీ అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు.అయినప్పటికీ గత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా,లంబాడ జాతి ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే బంజారా ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అరుణ్ రెడ్డి

**తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్:**



మండల కేంద్రానికి చెందిన అర్జుల అరుణ్ రెడ్డి ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించారు. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచన మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అరుణ్ రెడ్డి ని నియమించారు. ఈ సందర్భంగా అరుణ్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం పెంచే విధంగా పనిచేస్తానని వారి పై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానుక శివరాజ్ యాదవ్, డిసిసి కార్యదర్శి గంగా నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి యాకూబ్, సీనియర్ నాయకులు అంకం సత్తయ్య, ఇంద్రారెడ్డి, మంద చంద్రయ్య, దమెర లుకా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన ఆలయ నిర్వాహకులు

ప్రజా గొంతుక గద్వాల టౌన్........

శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవములకు రావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అలంపూర్ ఆలయాల ఈవో పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య లు ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికతో పాటు శాలువా, స్వామి అమ్మవార్ల ప్రసాదం అందజేశారు. ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశి, శ్రీశైల పశ్చిమ ద్వారం గా పిలవబడుతున్న అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నాయి. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలకు కూడా రావాలని హైదరాబాదు లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కార్యాలయానికి వెళ్లి మంత్రిని ఆహ్వానించిన వారిలో



అలంపూర్ ఆలయాల ఈవో పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, వీరితోపాటు ఉప ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, ధర్మకర్తలు వెంకటనారాయణ రెడ్డి. సత్యన్న తదితరులు ఉన్నారు

## ఎన్ పీఆర్ డి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను నోడల్ ఆఫీసర్ కే ఉపేందర్,చౌడాపూర్ సెక్రెటరీ రాజిరెడ్డి,చౌడాపూర్ మాజీ సర్పంచ్ కొత్త రంగారెడ్డి,జిల్లా అధ్యక్షుడు దశరథ చేతుల మీదగా చౌడాపూర్ మండల కార్యాలయం ఎదురుగా ఎన్ పి ఆర్ డి క్యాలెండర్ ఆవిష్కరించారు.

సమాజంలో ప్రతి ఒక్కరు అంగవైలక్యం పట్ల అవగాహనా కలిగి ఉండాలని,

వికలాంగుల సంక్షేమ%శీ% కోసం ప్రభుత్వలు అమలు చేస్తున్న పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ ఉపేందర్ అన్నారు.ఈ సందర్బంగా ఉపేందర్ మాట్లాడుతూ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగులను అవమాన పరిచే విధంగా మాట్లాడడం 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం నేరమని అన్నారు.అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదని అనేక మంది నిరూపించారాని అన్నారు. వైఖల్యం ఉన్న పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు.వైఖల్యం కలిగిన పిల్లలు చదువుకునే విదంగా తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని అన్నారు.వికలాంగుల కోసం ఉన్న చట్టాలు,జీవో ల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు.జిల్లాలో ఉన్న వికలాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్ పి ఆర్ డి జిల్లా మహిళా కన్వీనర్ కే సావిత్రమ్మ,ఎన్ పి ఆర్ డి చౌడాపూర్ మండల అధ్యక్షుడు బి చెన్నయ్య,శివ కుమార్,గూడెం రాజు,పరిగి అశోక్, రాజిరెడ్డి,నరేష్,శ్రీనివాస్,కిషన్, వెంకటేష్,కల్పన,పద్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై అభిషేక్ రెడ్డికి ఘన సన్మానం




డిసిసి జనరల్ సెక్రటరీ బంగ్లా రవీందర్ రెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి/ మహబూబ్నగర్**

నవాబుపేట మండలంలో బదిలీపై వచ్చిన నూతన ఎస్సై అభిషేక్ రెడ్డిని డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతామని అదేవిధంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసువారిని సహకరిస్తే శాంతి భద్రతను కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన వారవుతారని కావున ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యం గా భావించి శాంతిభద్రతలు కాపాడాన్నికి సహకరించాలని కోరారు.

## బాల్క సుమన్.... ఖబడ్దార్
## సీఎంపై వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం..



**మనోహరాబాద్ 7ఫిబ్రవరి(ప్రజా గొంతుక)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దహనం చేసారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం బాల్క సుమన్ ను అరెస్టు చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు.బాల్క సుమన్ కేసీఆర్ గఢీలో బానిసలాగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో నిరుద్యోగులు,రైతులు ఇబ్బందులు పడితే ఒక్కసారైనా మాట్లాడావా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుంటే తట్టుకోలేకే బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్,వీరబోయిన గోపాల్,నర్సింహ చారి,ఎరుకలి నర్సింహ,శ్రీనివాస్ గౌడ్,ఊట్ల సత్యనారాయణ,దండు సత్యనారాయణ,పసుల రమేష్,గానుగు వెంకటేష్,ఐలేష్,మోహీన్,స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సర్వీన్ గౌడ్,యూత్ అధ్యక్షులు మలేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేతబ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ స్టడీ మెటీరియల్ అందించినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పట్టుదలతో చదువుకొని జీవితంలో స్థిరపడాలని అన్నారు. తల్లిదండ్రులు పడిన కష్టాలు మీరు పడకుండా కష్టాన్ని ఇష్టపడి చదివినప్పుడే మీరు అనుకున్న లక్ష్యాలను, గమ్యాలను చేరుకుంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం మండల కార్యదర్శి పెద్ద నర్సిములు,ప్రిన్సిపాల్ దేవి కిషన్, సంఘం సభ్యులు,ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వీర సైనికునికి సన్మానం చేసిన పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**


దేశ రక్షణలో ఆర్మీలో 17 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొంది స్వగ్రామానికి విచ్చేశారు ఆర్మీ జవాన్ జనగామ జిల్లా షామీర్పేట గ్రామానికి చెందిన మాంద్ర కుమార్.తాను భారత సైన్యంలో చేరి 17 సంవత్సరాల దేశ సేవ చేసి పదవి విరమణ పొందిన కుమార్ కి పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ అధ్యక్షుడు జోగు భాస్కర్,తోటకూరి అశోక్,పృధ్వి, భుమ్స్లిం మైనారిటీ అధ్యక్షుడు అక్బర్,ఇటుకల శంకర్ శాలువా పూల మాలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్బంగా అశోక్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి దేశ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆర్మీలో చేరి దేశ రక్షణకు పని చేయడం చాలా గర్వంగా ఉందని నేటి యువకులు దేశ రక్షణ భాగ్య సామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోగు ఉదయ్,దిలీప్,మామిడాల సాయిరాం,జంపాల సంతోష్,మను, భామండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- జనగామ డి.సి.సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పారదర్శకమైన పరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని జనగామ డి.సి.సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను నెరవేర్చి అత్యంత ప్రాధాన్యత గల గృహజ్యోతి 200 యూనిట్ల పథకాన్ని 50 రోజులు దాటకముందే మంజూరు చేసి బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు ఎంతో విలువైనటువంటి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని జనగామ పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కమ్యూనిటీ హాల్లో ఉచిత విద్యుత్ లబ్ధిదారుల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు కొమ్మూరి ప్రతాపరెడ్డి విచ్చేసి 9 సంవత్సరాల అబద్దపు మాటలతో పంచరంగుల ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన బారాస ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాల విషయంలో ఏనాడు చిత్తశుద్ధితో లేదని 100 రోజుల గడువులోనే అత్యంత ప్రాధాన్యత గల పథకాలను పూర్తి చేస్తూ మరో మూడు పథకాలను త్వరలోనే సఫలం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకునే దిశగా ఈనాడు ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బారాస పార్టీ అనేది ఉండబోదని ప్రజల వద్దకే ఇంటి వద్దకే విద్యుత్ అధికారులు వచ్చి వారికున్న ఆధారాలను పరిశీలించి దారిద్ర రేఖకు దిగువ ఉన్న పేదవాళ్లకు 200 యూనిట్లు వారి ఇంటి వద్దనే మంజూరు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడా లేదని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా శ్రేయస్సు పరమావధిగా అధికారులు పారదర్శంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.అలాగే ధర్మకంచలోని లబ్ధిదారుల ఇళ్లలోకి అధికారులతో పర్యటించి అధికారులు మంజూరు చేస్తున్న ఉచిత 200 యూనిట్ల పథకాన్ని పర్యవేక్షించారు.అలాగే అనంతరం అంబేద్కర్ కమిటీ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఆ ప్రాంత ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతదని 200 కోట్లు,దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వాడు గెలిచినట్టు



కాదని ప్రజలు ఎంతో అద్భుతమైన పద్ధతిలో నాకు మద్దతు తెలిపారని వారి కష్టసుఖాలలో నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తానని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలిపినారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచరాములు,పట్టణ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు,వంగాల మల్లారెడ్డి,సిద్ధిరాములు,రంగురవి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్,16 వార్డు కౌన్సిలర్ రామచందర్,బొట్ల నర్సింగరావుతో పాటు స్థానిక 13 వ వార్డు మరియు 16వ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్,గాదపాక ప్రసాద్,వంగపల్లి శ్యామ్,యూత్ కాంగ్రెస్ నాయకులు చింతల సాయి,గొంగల్లా సాయి చరణ్,నాగిళ్ల శ్రీధర్,గొల్లపల్లి సాయి, గొర్రె ఉమేష్,తోట లావణ్య సునీల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిప్పారపు స్వప్న,ఉమా,దేవులపల్లి సౌందర్య,తోకల హరీష్,ఎర్ర పరమేష్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు,యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై.. పోలీసుల మెరుపు దాడి

**-బస్వాపూర్ వాగు నుండి తరలిస్తూ పట్టివేత...**

**-కేసు నమోదు, మూడు ట్రాక్టర్ల సీజ్...**

**-అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతాం...**

**-అక్రమార్కులకు హుస్నాబాద్ సి.ఐ,కోహెడ ఎస్.ఐ హెచ్చరిక...**

కోహెడ ఫిబ్రవరి.07 (ప్రజా గొంతుక న్యూస్):-

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా.. ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను బుధవారం హుస్నాబాద్ సర్కిల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. సి.ఐ కిరణ్ కథనం మేరకు, కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో.. కోహెడ ఎస్ఐ తిరుపతితో సి.ఐ ఘటన స్థలానికి వెళ్లి మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం, జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ



అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ లాంటివి అక్రమంగా రవాణా చేసిన, నిల్వ ఉంచిన.. చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు. పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, కలిగి ఉన్న, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే. డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు సి.ఐ తెలిపారు.

# కిష్టారం ఓసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 7/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 7 బుధవారం ,కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ సమావేశం 07.02.2024 న కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా ఈ ఆర్థిక సంవత్సరంలో కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని ఎటువంటి యాక్సిడెంట్ లేకుండా 83 రోజుల ముందుగానే ఉత్పత్తి సాధించి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థలోనే మొదటిగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కిష్టారం ఓసి ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది ఇదే స్ఫూర్తితో రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడ కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను



ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది.

అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రమణారావు, మేనేజర్ బి. రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్ సంక్షేమ అధికారి వి.సందీప్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రెండు రోజుల్లో మరో రెండు పథకాలు అమలు.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజా గొంతుక/ఆలేరు
నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మరో రెండు మూడు రోజుల్లోనే మరో రెండు పథకాలు అమలు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాముని తండాలో బుధవారం రోజున బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చిన పది సంవత్సరాలు దుర్మార్గుల చేతిలలో పెట్టడం వలన తెలంగాణ ఈ పరిస్థితిలో ఉందని ఆయన విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లులు మంజూరు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలు అమలుపరచామని మరో ఒకటి రెండు రోజుల్లో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు పరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి రామస్వామి, ధీరావత్ స్వామి నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, సుధాకర్ రెడ్డి, అచ్చిరెడ్డి,వాసు రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి, రాజేష్ పైలెట్, తునికి మహేష్, నాశమైన వెంకటేశం, బాలు నాయక్, ఉపేందర్ యాదవ్, పరమేష్, రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం..



సహాయం అందించిన బూర్గుల యూత్ కాంగ్రెస్ సభ్యులు..

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం అందించిన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల బూర్గుల గ్రామ యూత్ కాంగ్రెస్ సభ్యులు ముందుకు వచ్చారు.. గ్రామానికి చెందిన చాపాలి హర్షిత తండ్రి చాపాలి వెంకటేష్..పేద విద్యార్థిని హర్షిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది..ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న బూర్గుల యూత్ కాంగ్రెస్ సభ్యులు ముందుకొచ్చి పదివేల రూపాయల ఆర్థిక సాయం కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాట్లాడుతూ... పేద విద్యార్థిని చదువుకు ముందుకు రావడం గొప్ప విషయమని, విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రాజు గౌడ్,వైస్ ప్రెసిడెంట్ శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ రెడ్డి, కోశాధికారి మల్లేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శులు సాయికుమార్,శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులు నాగరాజు, సాయి ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.



నంబర్ ప్లేటు లేని వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల నజర్.

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని షాద్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ హెచ్చరించారు.బుధవారం పట్టణంలో వాహనదారులకు ప్రత్యేక అవగాహనా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను,రిజిస్ట్రేషన్ లేని వాహనాలను గుర్తించారు.అనంతరం వాహనాలకు నెంబర్ ప్లేట్స్ దగ్గరుండి వేయించారు.ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు.నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి,అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,లేకపోతే జరిమానాలు తప్పవన్నారు.డివిజన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్,డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు.ఈ తనిఖీలలో ట్రాఫిక్ సిబ్బంది నర్సింలు గౌడ్, ఎచ్.జీ.వో.శ్రీనివాస్,నరేందర్,పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు మృతి

మనోహరాబాద్ 7ఫిబ్రవరి(ప్రజా గొంతుక)



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామంలో చోటుచేసుకుంది.మంగళవారం గ్రామానికి చెందిన యాసిన్ ఖాన్,బుర్రి యాదయ్యలు చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి సాయంత్రం వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు.గ్రామస్తుడిచ్చిన సమాచారంతో చెరువు కట్టపై వెళ్లి చూడగా అక్కడ బట్టలు కనిపించాయి.వెంటనే కుటుంబ సభ్యులు చెరువులోకి దిగి వారి కోసం వెతకగా,రాత్రి అందాజా 10 గంటలకు వారి మృతదేహాలు లభించాయి.ఇద్దరి మృతదేహాలను తూప్రాన్ మార్చురీకి తరలించారు.యాసిన్ ఖాన్ కుమారుడు గౌస్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

# మండల షిఫర్ మెన్ కమిటీ చైర్మన్ గా కనకరాజు ఎన్నిక

ప్రజా గొంతుక ఆలేరు నియోజకవర్గం ప్రతినిధిబొమ్మలరామారం



మండలంలో నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీ సభ్యులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.మండల కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీ చైర్మన్ గా కాశమైన కనకరాజు ముదిరాజ్ మరియు వైస్ చైర్మన్ రెడ్డబోయిన సత్యనారాయణ ముదిరాజ్, జనరల్ సెక్రటరీగా చింతల సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారిగా రెడ్డబోయిన నర్సింలు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ ఫిషరీస్ చైర్మన్ ఆర్మ్ స్ట్రాంగ్ ఫెర్నాండో, సిఎం రేవంత్ రెడ్డి పిసిసి మెట్టు సాయి కుమార్, జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ సామల ధర్మరాజు ముదిరాజు, మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు మరియు మండల ముదిరాజ్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ వైస్ చైర్మన్ జానకిరాములు,గౌరవ అధ్యక్షులు బండారి నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలకు కట్టుబడి ఉంది

-బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి
-బిఆర్ఎస్ నేతలపై మహమ్మద్ జావేద్ ఫైర్

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ప్రకటించిన విధంగా 6 గ్యారంటీల అమలకు కట్టుబడి ఉందని ఓటమిపాలైన టిఆర్ఎస్ నాయకులు అసహనానికి లోనై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల తీరుపై ఫైర్ అయ్యారు. ఓటమిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని!ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రిపై నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని సోనియమ్మ అప్పగిస్తే ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ఖాళీ ఖజానా అప్పగించారని విమర్శించారు. ఓటమిపాలైన బిఆర్ఎస్ నాయకులను ప్రజల ఎవరు పట్టించుకోకపోవడంతో బూతుల పురాణం మొదలుపెట్టి పబ్లిసిటీ అవ్వాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యక్తిపై చెప్పుతీసి చూపించడం బిఆర్ఎస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఇలాంటి అజ్ఞానుల చేతిలోన పదేండ్ల తెలంగాణలో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. యథా రాజా తథా ప్రజా అన్నట్టు రాజు మంచిగా మాట్లాడితే సైనికులు మంచిగా మాట్లాడుతారు కానీ రాష్ట్రంలో బూతుల పురాణం మొదలు పెట్టింది బీఆర్ఎస్ అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే ఆరుగారెంటీలు అమలకు శ్రీకారం చుట్టిందని, రెండు గ్యారెంటీలకు కసరత్తు ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లోను కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవబోతుందని జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లోను బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా నోచుకోదని అన్నారు.




ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ మంచి చేసి ఉంటే ప్రజలు గెలిపించే వారని, ప్రజాతీర్పును గౌరవించకుండా అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాకవత్ సైదులు రఫీధా ముస్తఫా పల్లెబాయిన భారతీ చంద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ రబ్బానీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంగేముక్కుల నాగేశ్వరరావు కోటేరు నర్సిరెడ్డి ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గడ్డి కొప్పుల ఆనందరావు గజ్జీ సూరిబాబు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే గొప్పగా జాతర జరగాలి

-తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి
- సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

గతం కంటే గొప్పగా తీర్థాల సంగమేశ్వరుని జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కళ్యాణమండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ రూరల్





ఎసిపి బస్వారెడ్డి పీఆర్ ఇఇ పాండురంగ విఠల్ మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత వాణిశ్రీ మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్ ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ ఎంపిడివో రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ సర్పంచ్ పదవి విరమణ కార్యక్రమం,





మాజీ సర్పంచ్ కొత్త రంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శివుడు, వార్డ్ మెంబర్స్ లకు ఘన సన్మానం

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల కేంద్రంలో చౌడాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొత్త రంగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శివుడు,మాజీ వార్డ్ మెంబర్స్, ఎరుకలి అమృతమ్మ,పాల అంజమ్మ,బుక్క రేష్మ బేగం,కటికే రుక్మిణి భాయ్,దాసరి చంద్రకళ,పరిగి అశోక్,బ్యాగరి చెన్నయ్య,బుర్ర నర్సమ్మ,గూడెం రాజు,కటారి కృష్ణయ్య,

గుండ్లపల్లి,అంజయ్యలకు పదవి విరమణ సందర్భంగా పూలమాల శాలువలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు విధి నిర్వహణ లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు. అదేవిదంగా నూతన స్పెషల్ ఆఫీసర్ ఉపేంద్ర ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజి రెడ్డి,నరేష్,సలీం,రాము, వినయ్,మనికంఠ,వాటర్ శ్రీను, అంగన్వాడి టీచర్లు,గ్రామస్తులు పరిశుభ్ర కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



రాజాపేట,ఫిబ్రవరి7 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం భువనగిరి ఆర్డిఓ అమరేందర్ ఆకస్మిక తనికి చేసి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈనెల 15 వరకు జరిగే పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొని, మండలంలో జరిగే సమ్మక్క సరక్క జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దామోదర్ యాదవ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్, గుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఆర్.ఐ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం



ప్రజా గొంతుక గద్వాల టౌన్.....

.... అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీ అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం 1 గంట నుంచి శుద్ధి కార్యక్రమం చేపట్టారు. శుద్ధి, పవిత్రోత్సవం నిర్వహించి సాయంత్రం 6. 30 గంటల తరవాత నుంచి దర్శనములు తిరిగి ప్రారంభించడం జరిగింది అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

# లక్ష్మక్కపల్లి లో మినీ మేడారం జాతర



రాజాపేట ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామ సమీపంలో ఈనెల 21వ తేదీ నుండి మినీ మేడారం జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. బుధవారం వారు విలేకరులకు వివరాలు తెలుపుతూ నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# ప్రత్యేక పాలన అధికారిని సన్మానించిన కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను

రాజాపేట ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:



రాజపేట మండలం సోమారం గ్రామానికి ప్రత్యేక పాలనా అధికారిగా వచ్చిన వెటర్నరీ డాక్టర్ భాస్కర్ ను, సోమారం గ్రామ కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను, గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అదికారుల పాలన కొనసాగనుందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గెజిటెడ్ అధికారులకే పంచాయితీ పాలన బాధ్యతలు అప్పగించారన్నారు. గత గురువారంతో పంచాయితీ పాలకవర్గం 5 సంవత్సరాల పదవి కాలం పూర్తయిందని,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించామని, ప్రజలు ప్రజాపాలనకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ యాదగిరి, గ్రామ పంచాయితీ సెక్రెటరీ నజీరుద్దీన్, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి,ఆశా వర్కర్ హేమలత,ఫీల్డ్ అసిస్టెంట్ మన్నెమ్మ,జూకంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర.




మార్మోగిన పెద్దయెల్కిచర్ల గ్రామం.
పాదయాత్ర ప్రారంభించిన గురుస్వామి కమ్మరిభూపాలా చారి.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

శ్రీశైలం మల్లన్న దర్శనానికి శివస్వాములు మండలంలోని మొగ్దుంపూర్ నుంచి శ్రీశైలం మల్లన్న ను దర్శించుకునేందుకు బుధవారం కాలినడకతో బయలుదేరారు. గురుస్వాములు కమ్మరిభూపాలాచారి పాదయాత్ర ప్రారంభించారు. ఇరుముడి ధరించి ఆయలం చుట్టూ ప్రదక్షణలు చే శారు. శివనామా స్మరణ,సంకీర్తన,ఆటపాటలతో అధ్యంతం ఆసక్తి కలిగించారు. ఈ ఆటపాటలలో సుమారుగా 386 మంది శివస్వాములు,శివ భక్తులు పాల్గొన్నారు. భక్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శివస్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు...శివరాత్రి నాటికి తమ పాద యాత్ర శ్రీశైలం పుణ్యక్షేత్రానికి చేరుకుంటుందని గురుస్వామి తెలిపారు. ఈ పాదయాత్రకు వెళ్లిన వారిలో గురుస్వామి కొండి యాదయ్య,గంగ రామకృష్ణ,అంజి,నర్సింలు,హరీష్,బుగ్గయ్య ఉన్నారు.

# బంగారు పథకం సాధించిన క్రీడాకారుని అభినందించిన ఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలం పట్టణానికి చెందిన క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావు ముంబైలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పథకం సాధించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ క్రీడాకారుడిని అభినందించారు. అలాగే కోచ్ జివి రామిరెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# ఏకగ్రీవంగా మూడు గ్రామాల అధ్యక్షులు ఎన్నిక...!

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలపై పెరుగుతున్న ఆసక్తి







ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలపై నాయకులు ,కార్యకర్తలు ఆసక్తి చూపుతున్నారు. ఏకగ్రీవంగా మూడుగ్రామాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో డిసిసిజిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మూడు గ్రామాలఅధ్యక్షులను, కమిటీలను ఎన్నుకున్నారు. బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా అన్న బోయిన సత్తయ్య ,ఉపాధ్యక్షులు గా మొద్దు భాస్కర్, మన్సన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా గజ్జి సత్తయ్య, ఉపాధ్యక్షులు శాకంపల్లి జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగిటి కిష్టయ్య, యూత్ అధ్యక్షులుగా బాక్కం బాలకృష్ణ,సాల్వపూర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా బత్తిని వెంకటేష్, ఉపాధ్యక్షులు, పడాల చిన్న నరసయ్య, యూత్ అధ్యక్షునిగా బోయిని కొండస్వామి ని ఎన్నుకున్నారు. మా ఎన్నికల సహకరించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. బండి నరేష్,జనరల్ సెక్రెటరీ కుందేన మల్లేశం సెక్రెటరీ ముచ్చనపల్లి ఎల్లయ్య, బొజ్జబాబు, బాలనరసయ్య,బండిరమేష్,ఒగ్గురాజు, లింగంపల్లి గ్రామసోషల్ మీడియా ఇంచార్జి,గుండెని రాజు,యూత్ అధ్యక్షుడు పుట్ట శ్రీశైలం, వైస్ యూత్ అధ్యక్షులు,బొడ్డు మల్లేశం,
రాజు ఎన్నుకున్నారు.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండకింది హరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకోనైనది. గ్రామ శాఖ అధ్యక్షునిగా బత్తిని వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా పడాల చిన్న నరసయ్య, కార్యదర్శి కొత్తోజు బాల చారి, సభ్యులు గిస శ్రీనివాస్, గార్నెపెల్లి ఆంజనేయులు, వల్లూరు రవి, కొంతం చంద్రయ్య, కీసరి రమేష్, అగుళ్ల బాలయ్య, కుక్కల ఐలయ్య, చీర్ల కుమార్, నడిగోట్టు శ్రీకాంత్, బోయిని విగ్నేష్, బండ క్రింది బాల్ నా సిద్దయ్య, బండ క్రింది నాగయ్య, గూడెపు చంద్రయ్య, మంజ మల్లేష్, మాసాపేట ఎల్లయ్య, అలాగే యూత్ అధ్యక్షునిగా, బోయినికొండ స్వామి, ఉపాధ్యక్షుడిగా మజ్జిగ మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, నూకల బాల్రెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి, రామీని మదన్ ,ఆరుగొండ పరుశురాములు, జంగిటి నరేష్, దాచేపల్లి నర్సింగరావు, చెరుకురి శ్రీనివాస్, మహాత్మ చారి, ఈదులకంటి వెంకటరెడ్డి, దాచేపల్లి రాజయ్య, మోహన్ రెడ్డి , రాజేష్ ఖన్నా, జంగిలి స్వామి,క్రాంతి, కర్ణాకర్ ,మహిళా అధ్యక్షురాలు వేను వందన ,లింగంపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# గతం కంటే గొప్పగా జాతర జరగాలి





**-తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి**

**- సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

ప్రజావేదిక ప్రతినిధి న్యూస్ /ఖమ్మం:

గతం కంటే గొప్పగా తీర్థాల సంగమేశ్వరుని జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.  మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కళ్యాణమండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ రూరల్ ఎసిపి బస్వారెడ్డి పీఆర్ ఇఇ పాండురంగ విఠల్ మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత వాణిశ్రీ మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్ ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ ఎంపిడివో రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.